క్లుప్తంగా

విజయసాయిరెడ్డిని కలిసిన నాయకులు

కారంచేడు: వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని కారంచేడు వైఎస్సార్ సీపీ నాయకులు కలిశారు. గురువారం బాపట్ల చేరుకున్న విజయసాయిరెడ్డిని కోన భవన్‌లో కలసి మండల పార్టీ అభివృద్ధి, పార్టీ వ్యవహారాలపై చర్చించారు. విజయసాయిరెడ్డిని కలిసినవారిలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ యార్లగడ్డ సుబ్బారావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు దండా చౌదరిబాబులు ఉన్నారు.

నేడు కారంచేడులో ప్రజావేదిక

కారంచేడు: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు నిర్వహించిన పనులపై ప్రజా వేదికను నిర్వహించనున్నామని ఎంపీడీవో డీ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలు, గ్రామ సభలు నిర్వహించామన్నారు. వీటిలో సిద్ధం చేసిన నివేదికలపై శుక్రవారం ఉయదం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ప్రజావేదిక నిర్వహిస్తామన్నారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు.

రేపు అష్టావధానం


చీరాల అర్బన్: సహజ సాహితి సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 19న సాయంత్రం 6.30 గంటలకు అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.చంద్రశేఖర్, ఎం.కృష్ణమోహన్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంత బజారులోని వేణుగోపాలస్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభా సంచాలకులుగా అప్పాజోస్యుల సత్యనారాయణ, అవధానిగా చీమకుర్తికి చెందిన ఇలపావులూరి శేషశ్రీధరశర్మ పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమానికి అందరూ హాజరై అష్టావధానాన్ని తిలకించాలని వారు కోరారు.

దేవదాయ శాఖ అధీనంలో సుబ్బయ్య శ్రేష్ఠి సత్రం


రికార్డులు స్వాధీనం చేసుకుంటున్న దేవదాయశాఖ ఈవోలు

చీరాల అర్బన్: పట్టణంలోని కొత్తమాసు సుబ్బయ్య శ్రేష్ఠి సత్రాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం దేవదాయశాఖ అధికారులు స్వాధీన పరచుకున్నారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈవో జీవీఎల్ కుమార్, ఈవో పోతిన శ్రీనివాసరావులు సత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈశాఖ ఆధ్వర్యంలో సత్రం నడుస్తుందన్నారు.

గురుకుల పాఠశాలకు దాతల సహకారం


ప్రిన్సిపాల్‌కు పోడియాన్ని అందిస్తున్న దాత

వేటపాలెం: స్థానిక సంతరావూరు రోడ్డు లోగల బీసీ బాలుర గురుకుల పాఠశాలకు దాతలు సహకారం అందించారు. గురువారం ప్రిన్సిపాల్ విజ యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఇడుపులపాడుకు చెందిన విద్యార్థి తండ్రి జి బండయ్య రూ.14 వేల విలువ చేసే పోడియాన్ని బహూకరించారని తెలిపారు. అదేవిదంగా ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి తండ్రి అండెబోయిన సుధాకర్ రూ.15 వేలు విలువు చేసే క్రీడా దుస్తులు బహూకరించారని తెలిపా రు. దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడులు

యద్దనపూడి: పేకాట ఆడుతున్నారనే ముందస్తు సమాచారంతో పోలీసులు పేకాట శిబిరాలపై మెరుపు దాడులు చేసి పలువురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై అనూక్ వివరాల మేరకు.. మండలంలోని తనుబొద్దివారిపాలెం గ్రామంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2250 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే చిమటవారిపాలెంలో గ్రామ శివారులోని కొష్టంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.8600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మండలంలో పేకాట, కోడిపందెలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే..


ఆదిలక్ష్మి నుంచి వివరాలు సేకరిస్తున్న వలంటీర్ (ఫైల్)

ఈమె పేరు ఆదిలక్ష్మి, అంబడిపూడి గ్రామం, బల్లికురవ మండలం 15 ఏళ్ల క్రితం మేదరమెట్లకు చెందిన శ్రీనుతో వివాహం అయింది. ఇద్దరు మగపిల్లలు, భర్త పట్టించుకోకపోవటంతో 10 ఏళ్ల క్రితం అంబడిపూడిలోని పుట్టింటికి చేరింది. గ్రామంలోనే ఓ రేకుల షెడ్డులో నివాసం ఉంటోంది. గత ప్రభుత్వం ఈమె గోడు పట్టించుకోలేదు. సీఎం జగన్ ప్రభుత్వంలో వలంటీర్ వెంకటరావుకు ఈమె బాధ చెప్పటంతో రైస్ కార్డు మంజూరుతో అమ్మఒడి పథకం, జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరు చేయించారు. దీంతో ఆమె తనను ఆదరించిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటానని సంతోషం వ్యక్తం చేసింది.

పింఛనే ఆధారం..



ఈమె పేరు కొనిదెన సునీత, నక్కబొక్కలపాడు గ్రామం. పక్షవాతంతో ఆరేళ్లుగా మంచానికే పరిమితమైంది. ఈమె బాధలు విన్న వలంటీర్ దగ్గరుండి దరఖాస్తు చేయించడంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసింది. పింఛన్‌తో పాటు తన కుమార్తె వెంకట రజినికి అమ్మఒడి పథకం ద్వారా లబ్ధి చేకూరిందని సునీత సంతోషం వ్యక్తం చేసింది. వలంటీర్ సుజాత దేవి తనకు అన్ని విధాల అండగా నిలిచిందని చెప్పింది.

ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయి..



ఈమె పేరు మద్దిరాల వరలక్ష్మమ్మ, ముక్తేశ్వరం గ్రామం. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ తమ కుటుంబానికి అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేసింది. రైతు భరోసా, వైఎస్సార్ పెన్షన్ కానుక, సున్నా వడ్డీ, పంట ఇన్సూరెన్స్ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించగలిగామని చెప్పింది. ఇలా సంక్షేమ పథకాలు అందించి ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని సంతోషం వ్యక్తం చేసింది.

ప్రభుత్వ పథకాలతో ఆర్థికాభివృద్ధి

- సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో విప్లవం
- లబ్ధిదారుల సంతోషం
- వలంటీర్ల సేవలు మరువలేనివంటున్న లబ్ధిదారులు

బల్లికురవ: ఇచ్చిన హామీలన్నీ నాలుగన్నర ఏళ్లలో పూర్తి చేసిన ఏకైక సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారు. కరోనా విపత్తు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ క్యాలెండర్ ఏనాడు ఆగలేదు. ఇలాంటి ముఖ్యమంత్రి పాలన తాము ఎన్నడూ చూడలేదని, జగనన్నకు తాము రుణపడి ఉంటామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బల్లికురవ మండలంలోని 20 సచివాలయాలు, 20 రైతుభరోసా కేంద్రాలు, 20 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామాల్లోనే పౌర సేవలు అందుతున్నాయి. 50 ఇళ్లకు ఓ వలంటీర్‌ను ఏర్పాటు చేయటంతో ఆ కుటుంబాలకు కావాల్సిన పథకాలన్నీ సమకూరుతున్నాయి. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, మండల పార్టీ కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, మండలస్థాయి అధికారులు ఇప్పటికే వేమవరం, కే రాజుపాలెం, కొణిదెన, గంగపాలెం, నక్కబొక్కలపాడు, మల్లాయపాలెం, కొప్పరపాలెం, బల్లికురవ, కొండాయపాలెం, ఎస్ఎల్ గుడిపాడు, కొప్పరపాడు, కూకట్లపల్లి, గొర్రెపాడు, కొత్తూరు, కొమ్మినేనివారిపాలెం గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, సచివాలయ, వలంటీర్ల పనితీరును తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

సేవ చేస్తున్నామని తృప్తి పడుతున్నాం..



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వలంటీర్ వ్యవస్థతో 50 ఇళ్లకు తాము సేవచేస్తున్నాం. ఆ ఇళ్లలోని లబ్ధిదారులు పొందుతున్న ఆనందం తనకు మరుపురాని అనుభూతిని ఇస్తోంది. గతంలో ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం లేదు. అర్హులై ఉంటే చాలు మేమే ఇంటిదగ్గరికి వెళ్లి రూపాయి ఖర్చు కాకుండా దరఖాస్తు చేసి పథకాలను లబ్ధిదారుల ఇంటి ముందుకు చేరవేస్తున్నాం.
– వెంకటరావు, వలంటీర్, అంబడిపూడి

సేవలో తృప్తి.. ఆనందం ఉంది..



ఉన్న గ్రామంలో 50 కుటుంబాలకు సేవ చేస్తున్నానని తృప్తి, ఆనందం పొందుతున్నా. నా 50 గృహాల్లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించటంతోపాటు ఆ కుటుంబాల్లో ఓ సభ్యురాలిగా చూస్తున్నారని సంతోషంగా ఉంది. అంతేకాకుండా పథకాలను ఎప్పుడు ఏ సమయంలో వస్తాయో ముందుగా చెప్పి వారి నుంచి దరఖాస్తు చేసి అందిస్తుంటే నా సంతోషంతో పాటు వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నాం.
– ఎస్ సుజాతదేవి, వలంటీర్, నక్కబొక్కలపాడు

వైఎస్సార్ సీపీ విజయానికి కృషిచేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ విజయానికి కృషిచేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య కోరారు. గురువారం స్థానిక కూకట్ల కన్వెన్షన్‌లో నియోజకవర్గ స్థాయి జేసీఎస్ నమోదు శిక్షణ, వైఎస్సార్ బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. ప్రజలు మరల జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి నియోజకవర్గంలో అత్యంత ఆదరణ అభించిందన్నారు. నవరత్నాల్లోని ప్రతిహామీని నెర్చినఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కుల మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. గత ప్రభుత్వ పాలన కన్నా జగనన్న పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి సాధించిదన్నారు. ప్రజల్లో జగనన్నకు వస్తున్న ఆదరణను చూసి చంద్రబాబునాయుడు, దత్తపుత్రుడు, లోకేష్‌లు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్తారన్నారు. నియోజవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజవర్గంలో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ కన్వీనర్లు, అద్దంకి మున్సిపల్ చైర్ పర్సన్ ఎల్ ఎసేరమ్మ, వైస్ చెర్మన్ దేశపద్మేష్, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేషన్ డైరక్టర్లు, కో–ఆప్షన సభ్యులు, సొసైటీ అధ్యక్షుడు, సభ్యులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు బాధ్యతలను పెంచుతాయి


తహశీల్దార్ ప్రభాకరరావును సన్మానిస్తున్న ఆర్డీవో సరోజిని


అద్దంకిలో ఆర్ఐ, ఏఎస్‌వోను సన్మానిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

చీరాల టౌన్: అవార్డులు తీసుకున్న అధికారుల బాధ్యతలను మరింత పెంచుతాయని చీరాల ఆర్డీవో పి.సరోజిని అన్నారు. గురువారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని రెండోసారి ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు, ప్రశంశ పత్రం తీసుకున్న తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావును ఆర్డీవో సరోజిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చీరాల తహశీల్దార్‌గా విధుల్లో చేరినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను సత్వరంగా అందిస్తున్న తహశీల్దార్ సేవలను ప్రశంశించారు. జిల్లాను అగ్రభాగాన నిలిపేలా అంకితభావంతో విధులు నిర్వహించిన ప్రభాకరరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్ఐ శేఖర్, వీఆర్వోలు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏఎస్‌వో, ఆర్ఐలకు సన్మానం..

అద్దంకి: తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్‌వోగా పనిచేస్తున్న అమర్‌నాథ్, ఆర్ఐ శంకర్‌ను తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమం తహసీల్దార్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఇద్దరూ అందరికీ ఆదర్శ ప్రాయులన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదుతో పలు ఉపయోగాలు


అద్దంకి: మాట్లాడుతున్న ఏవో వెంకటకృష్ణ


ఈ–క్రాప్ నమోదు పరిశీలిస్తున్న కుమారి

బల్లికురవ/అద్దంకి : ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ–క్రాప్‌లో నమోదు చేసుకుంటే పలు ఉపయోగాలు ఉన్నాయని బల్లికురవ మండల ఏవో ఎస్వీపీ కుమారి పేర్కొన్నారు. పంటలు సాగుచేసిన రైతులంతా ఈ–క్రాప్‌లో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. గురువారం కొప్పరపాలెం గ్రామంలో జరుగుతున్న ఈ–క్రాప్ నమోదును ఆమె పరిశీలించారు. వైఎస్సార్ సున్నా వడ్డీ, పంటల బీమా, విపత్కర పరిస్థితుల్లో పరిహారం పొందేందుకు, పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఈ–క్రాప్ నమోదు తప్పనిసరన్నారు. ఆర్‌బీకేలోని వీఏఏలను సంప్రదిస్తే పొలం వద్దకు వెళ్లి రైతు ఫోటోతో యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలను రైతుకు అందజేస్తారని తెలిపారు.

– సాగు చేసిన ప్రతి ఎకరం పొలంలో వేసిన పంటను ఈ పంట నమోదు చేయడం తప్పనిసరని అద్దంకి ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. చిన్న కొత్తపల్లి గ్రామంలో గురువారం ఆయన రైతులకు ఈ పంట నమోదు గురించి వివరించారు. కార్యక్రమంలో వీఏవో, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): అన్ని గ్రామాల్లో ఖరీఫ్ ఈ–క్రాప్ నమోదు కార్యక్రమం కొనసాగుతోందని, రైతులు, కౌలు రైతులు రైతుభరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవయసాధికారి రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటలో తెలిపారు.సెప్టెంబర్ 15 తేదీలోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

చీరాల టౌన్: ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో చీరాల అర్బన్, రూరల్ గ్రామాల్లోని వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములు, స్థలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని వార్డులు, గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం కాకుండా చూడటంతో పాటుగా ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వారి నుంచి భూమిని ప్రభుత్వానికి ఆధీనం చేయాలన్నారు. సమావేశంలో డీటీ సురేష్‌కుమార్, ఆర్ఐ శేఖర్, వీఆర్వోలు ఉన్నారు.

పారదర్శకంగా ఓటర్ల సర్వే


ఓటరు సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్

బల్లికురవ: ఓటర్ల జాబితా తయారీలో ఇంటింటికి జరుగుతున్న సర్వేలో లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా పూర్తి చెయ్యాలని అద్దంకి నియోజకవర్గ ఎన్నికల ఈఆర్‌వో బీ. ఉమాదేవి ఆదేశించారు. గురువారం మండలంలోని చెన్నుపల్లి, గుంటుపల్లి, బల్లికురవ గ్రామాల్లో జరుగున్న సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించాలనఆరు. చనిపోయిన వారిన జబితాల్లో నుంచి తొలగించాలని, సర్వే సమయంలో ఇంటింటికి వెళ్లి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. 21లోపు సర్వేను పూర్తి చేసి నివేదికనను తహసీల్దార్‌కు అందజేయాలని ఉమాదేవి కోరారు. పరిశీలనలో తహసీల్దార్ రవిబాబు, వీఆర్‌వో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ


నగదు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

చినగంజాం: పదిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత 2022–23 పదో తరగతి బ్యాచ్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పెదగంజాం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు రూ.15 వేలు నగదు బహుమతులు, మెమొంటో ప్రదానం చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో పాఠశాల హెచ్‌ఎం ఎం దేవదత్తం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నగదు అందజేశారు. ప్రథమ బహుమతి ఆసోది ప్రసన్న రూ.6 వేలు, ద్వితీయ బహుమతి దారా గ్లోరీకి రూ 4 వేలు, తృతీయ బహుమతి బొద్దు నర్మద శ్రీకి రూ.2 వేలు, ఆసోది హరీశ్వరరెడ్డి రూ. 2 వేలు అందజేశారు. ఈ బహుమతులతో పాటు పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎస్ రమణమూర్త , నర్మదశ్రీకి రూ 3 వేలు. గణితం ఉపాధ్యాయులు బీ చెంచిరెడ్డి ప్రసన్నకి రూ 2 వేలు, హిందీ ఉపాధ్యాయుడు ఎస్‌కే సుభాని బాష, జీ ఆనందరాజుకి రూ 2 వేలు అందజేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ 7 వేలు నగదు బహుమతిని హెచ్‌ఎం విద్యార్థులకు అందజేశారు. మొత్తం రూ.30 వేలు అందజేశారు. సమావేశంలో కుక్కల వెంకటేశ్వరరెడ్డి, వారి అనిల్ రెడ్డి, ఆసోది వెంకటేశ్వరరెడ్డి, పిట్టు వెంకటేశ్వర్లు రెడ్డి, కోమట్ల రాఘవ రెడ్డి, పుట్టా అంకమ్మరెడ్డి, పేరెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ వల్లభుని ఉదయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వర్ణలో 13వ వార్డుకు రెండు నామినేషన్లు

కారంచేడు: ఈ నెల 19వ తేదీన జరగనున్న 13వ వార్డు ఎన్నికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ డీ విజయలక్ష్మి తెలిపారు. వార్డు సభ్యుడి ఎన్నికకు మూడు నామినేషన్లు దాఖలు కాగా ఒకరు విత్‌డ్రా చేసుకున్నారన్నారు. మిగిలిన ఇద్దరు కట్టా రాజేష్ (ప్రెషర్ కుక్కర్), మట్టి యోహాను (గౌను) గుర్తుల మధ్యనే పోటీ ఉంటుందన్నారు. బ్యాలెట్ పత్రాలను కూడా సిద్ధం చేసి పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచామన్నారు. గ్రామంలోని హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్నిక జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు ఎన్నిక జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 19వ తేదీ వరకు 144 సెక్షన్ అములో ఉంటుందని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాభీష్టం మేరకే విగ్రహం ఏర్పాటు చేయాలి

చీరాల రూరల్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రజాభీష్టం మేరకు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతి పత్రం అందజేసినట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు గుమ్మడి ఏసురత్నం, దామర్ల శ్రీకృష్ణ, చుండూరి వాసు, బత్తుల శామ్యూల్‌లు తెలిపారు. చీరాల రైల్వే స్టేషన్ ఎదురు ముక్కోణం పార్కు సెంటర్లో అంబేడ్కర్ కొత్త విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు అంబేడ్కర్ వాదులకు కానీ దళిత, ప్రజా సంఘ నాయకులకు కానీ తెలియజేయలేదన్నారు. అధికారులు ఏకపక్ష ధోరణి అవలంభిస్తున్నారని వారు పేర్కొన్నారు. అంబేడ్కర్ విగ్రహం విషయంలో సమావేశం ఏర్పాటు చేయలేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, చర్చలు అనంతరం విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు ఎవరిని సంప్రదించకుండా పనులు చేయిస్తున్నారని చెప్పారు. అయితే కలెక్టర్ స్పందించారని మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగుల చిరంజీవి, గొట్టిపాటి చిట్టిబాబు, దుడ్డు విజయ్‌సుందర్, పేర్లి నాని, మార్పు దీనరాజు, గూడూరి శివ రామ ప్రసాద్, బాబురావు, దేవరపల్లి డేవిడ్ రాజు, అర్జిల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అవగాహన



గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తున్న మస్తాన్‌వలి

ఇంకొల్లు (చినగంజాం): గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు వైద్య విజ్ఞానాన్ని పెంచుకొని ప్రజలకు వైద్యసేవలందించాలని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ రీజనల్ కో ఆర్డినేటర్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చలి, జ్వరం, తలనొప్పి మరియు సీజనల్ వ్యాధులు కరోనా తర్వాత తీవ్రత బాగా పెరిగిందనిన్నారు. మితిమీరిన యాంటీ బయాటిక్ వాడకుండా జాగ్రత్తగా రోగులను చికిత్స చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ల్యాబ్ ఎగ్జిక్యూటివ్ పవవన్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు.

ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్‌గా చీరాల వాసి



అవార్డు అందుకుంటున్న సాయిశ్రావణి

చీరాల అర్బన్: ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్‌గా చీరాల వాసి అవార్డు అందుకున్నారు. బెంగళూరులో జరిగిన ఆర్కిటెక్చర్ ఇంటీరియర్ డిజైన్ ఎక్స్‌లెంట్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో చీరాలకు చెందిన గుర్రం సాయి శ్రావణికి ఉత్తమ ఇంటీరియర్ డిజైనర్‌గా అవార్డు అందుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరుగురిని ఎంపిక చేయగా చీరాలకు చెందిన గుర్రం సాయి శ్రావణి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, ఎంజీసీ మార్కెట్ అధ్యక్షులు శీరాం రాఘవయ్య, రాధాకృష్ణ మందిరం అధ్యక్షులు నల్లూరి బ్రహ్మం తదితరులు సాయిశ్రావణిని గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

స్నేహితుల మధ్య వివాదం

మేదరమెట్ల: ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన వివాదంలో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఈఘటనలో ఒకరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల తమ్మవరం రోడ్డులో గల గొట్టిపాటి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మేదరమెట్ల గ్రామానికి చెందిన బండారు వెంకయ్య, పుట్టగంటి హరిబాబు స్నేహితులు, ఏదో చిన్న విషయంలో ఇద్దరూ గొడవడ్డారు. ఈగొడవలో హరిబాబు వెంకయ్యను నెట్టివేయడంతో వెంకయ్య కింద పడిపోయాడు. కింద పడిన వ్యక్తిని రాయితో హరిబాబు తలపై కొట్టడంతో తలపగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న మేదరమెట్ల పోలీసులు గాయపడిన వ్యక్తిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి హరిబాబును అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన వలంటీర్ ఇంటర్వ్యూలు

బల్లికురవ: గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు గురువారం స్థానిక పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొప్పరపాడు, కూకట్లపల్లి, నక్కబొక్కలపాడు, పాతమల్లాయపాలెం, వెలమవారిపాలెం గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, కార్యాలయం సూపరింటెండెంట్ రాంబాబు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 19న తుది ఎంపికతో 21న విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు.

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

అద్దంకి రూరల్: ధ్యానంతోనే మనశ్శాంతి లభిస్తుందని యోగా గురువు భిక్షమయ్య గురూజీ అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య శ్రీనివాస కల్యాణ మండపంలో రెండురోజులు అంతర్ముఖ యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ మనసుపై కంట్రోల్ లేకుండా ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన ఆరోగ్యం, మనశ్శాంతి లభించే ప్రసక్తే లేదన్నారు. యోగాభ్యాసనతో కూడిన ధ్యానం నేటి సమాజానికి ఎంతోవసరమన్నారు. కార్యక్రమంలో అంజాద్‌బాషా, మన్నం త్రిమూర్తులు, సంపత్ గురూజీ, రాయపాటి సుబ్బారావు, అనిల్ కుమార్ సూరి, యోగాభ్యాసకులు పాల్గొన్నారు.